ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 30 జూన్, 2024 | పేజీలు : 04


## క్రీడాకారులను అభినందించిన కలెక్టర్





**ప్రజాపక్షం/ జగిత్యాల ప్రతినిధి :** ఇటీవల మహారాష్ట్రలోని పూణే ఛత్రపతీ శివాజీ స్టేడియాంలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు4రోజుల పాటు నిర్వహించారు. ఈ పోటీల్లో జగిత్యాల జిల్లాకు చెందిన అండర్ 14 ఏళ్ల విభాగాల్లో సాయిసృజన్ పాంట్ పైట్టింగ్ సిల్వర్ మెడల్, కృష్ణ (రాయికల్) పాంట్ పైల్డింగ్ లో కాంస్య పతకం సాధించారు. స్నిగ్ధ ప్రియా, వినన్య, హర్షిత్ పాల్గొన్నారు. సందర్భంగా క్రీడాకారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, కోచ్ రామాంజనేయులు అభినందించారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/కోనరావుపేట :** కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని, ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జెడ్పి చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డితో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో 127 మంది లబ్దిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనరావుపేట మండలాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని, నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉంటే వాటిని తప్పకుండా కొనసాగిస్తామని అందుకు ఉదాహరణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికి కొనసాగిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలకు మెరుగైన ప్రజా పాలన అందిస్తున్నామని అన్నారు. తను మండల ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పుడే కోనరావుపేట మండలాలలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు 2005వ సంవత్సరంలోనే శ్రీకారం చుట్టానని అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కోనరావుపేట మండలానికి కావాల్సిన బ్రిడ్జిల నిర్మాణం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందని మండలాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రయ్య గౌడ్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్ రావు, బండ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య, ఎంపిటిసి చారి, ఇస్తారి ప్రవీణ్, అజీమ్, సదానందం, బొర్ర రవీందర్, నాగండ్ల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.




## పథకాల అమలులో అంగన్వాడీల పాత్ర కీలకం



### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారధులు అంగన్వాడీ ఉద్యోగులని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో మూడు రోజుల పాటు జరుగుతున్న అంగన్వాడీ టీచర్‌క్స రివైజ్డ్ ప్రీ స్కూల్ శిక్షణా శిభిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల సేవలను కొనియాడారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టే ఏ సంక్షేమ కార్యక్రమమైన లబ్దిదారులకు చేరాలంటే అంగన్వాడీల పాత్రలేనిదే సాధ్యం కాదన్నారు. గతంలో అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం దర్నా, నిరసన కార్యక్రమాలు చేసినప్పుడు వారి వెంట ఉండి పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంగన్వాడీలకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కారానికి ముందుంటానని అడ్లూరి తెలిపారు. అడ్లూరి వెంట నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, శైలేందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, జక్కు రవీందర్, జె. సుముఖ్ పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలి

### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లా సమగ్ర సమాచారాన్ని అధికారులు ప్రజలకు చేరువచేయాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా సమగ్ర గణాంక హ్యాండ్ బుక్‌ను ఇంఛార్జి ముఖ్య ప్రణాళికా అధికారి పాపయ్యతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. హ్యాండ్ బుక్‌లో ఉన్న వివరాలను, సమాచారాన్ని అధికారులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని తెలిపారు. జిల్లా పూర్తి సమాచారాన్ని హ్యాండ్ బుక్ లో పొందుపరచాలన్నారు. వాతావరణ వివరాలను ప్రతిరోజు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్, మండలాల గణాంక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# ప్రజాపాలన వదిలి మంత్రి పదవులు కాపాడుకునేందుకు యత్నం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కాంగ్రెస్ మంత్రులు ప్రజాపాలన కన్నా తమ పదవులను కాపాడుకునేందుకే ప్రయత్నిస్తున్నారని కరీంనగర్ బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆరోపించారు. వారానికోసారి ఢిల్లీకి వెళ్తూ అధిష్టానానికి దండం పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు నిలదీస్తారని కాంగ్రెస్ మంత్రులు గ్రామాల్లో పర్యటించడం మానేశారని మండిపడ్డారు. శనివారం కరీంనగర్‌లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా ఇచ్చిన ఒక్క మాట నెరవేర్చలేదన్నారు. ప్రజల వద్దకు పాలన పేరుతో ప్రతి నెల ధరఖాస్తులు తీసుకుంటామని చెప్పి నాలుగు నెలలైనా తీసుకోలేదన్నారు. కొత్త రేషన్ కార్డులు, 5వందలకే సిలిండర్, జీరో బిల్ కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని పెద్ద ఎత్తున నిరుపేదలు ధరఖాస్తు చేసుకున్నారని, గత ప్రభుత్వాన్ని బదనాం చేస్తూ ధరఖాస్తులు తీసుకున్నారే తప్ప అమలు చేసిన పాపాన పోలేదన్నారు. సగానికి పైగా ధరఖాస్తులు బుట్టదాఖలు చేశారన్నారు. విద్యార్థులతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించడంతో సగానికి పైగా ధరఖాస్తులు ఎంట్రీ కూడా కాని పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిందని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి హామీల అమలుకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ధరఖాస్తుల అప్‌డేట్ కోసం ఎడిటింగ్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. అర్రాసు పాట పాడినట్లు నాలుగు వేల పింఛన్ ఇస్తామని రెండు నెలలు గడిచినా ఇవ్వలేదన్నారు. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేక మందులకు కొరత ఏర్పడిందన్నారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఎన్నికల కోడ్ పేరుతో కాలయాపన చేశారు తప్ప ప్రజలకు కోసం చేసిందేమీ లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, సత్తినేని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ప్రొఫెసర్ పి.సి మహలనోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకుని 18వ జాతీయ గణాంక దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వారి చాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పి.సి మహలనోబిస్ వివిధ రంగాలలో చేసిన సేవలను కొనియాడారు. మండలత సహాయక గణాంక అధికారులందరూ ప్రాథమిక సమాచారాన్ని సేకరించడంలో ఖచ్చితత్వం, వాస్తవికతకు దగ్గరగా ఉండాలని కోరారు. సేకరించిన ఇట్టి సమాచారం ముందస్తు ప్రణాళికలు తయారు చేయుటకు , తగు చర్యలు చేపట్టుటకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా 2023 జిల్లా గణాంక దర్శినిని కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి డి.కొమురయ్య, గణాంక అధికారి వి.రాందత్తారెడ్డి, ఉపగణాంక అధికారులు వి.శ్రీనివాస్, డి.జ్యోతి, యు.తిరుపతి, మండల సహాయ గణాంక అధికారులు పాల్గొన్నారు.

# రామడుగు ఎస్సైపై తగిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రామడుగు మండలం వెలిశాల గ్రామంలో కుతాడి కనకయ్యపై తప్పుడు దొంగతనం కేసు మోపి చిత్రహింసలకు గురిచేస్తున్న రామడుగు ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మొగిలి సతీష్ డిమాండ్ చేశారు. వెలిశాల గ్రామంలో కుతాడి కనకయ్య కుటుంబాన్ని నాయకులు కలిసి ఘటనపై నిజనిర్ధారణ తెలుసుకున్నారు. ఈ నెల 11న ఉదయం 5 గంటలకు రామడుగు పోలీసులు ఇంటి నుంచి కుతాడి కనుకయ్యను ఎలాంటి ఆధారాలు చూపకుండా పోలీస్‌స్టేషన్‌కు తీసుకు పోయి బెల్టులతో, కట్టెలతో కొట్టి దొంగతనం కేసును ఒప్పుకోవాలని చిత్రహింసలకు గురిచేశారని చెప్పారు. వారం రోజుల తర్వాత మళ్లీ పిలిచి పోలీసులు కొట్టారని తెలిపారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసులు అని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు అభాగ్యులు పేద కుటుంబానికి చెందిన ఎరుకలి కులానికి చెందిన కుతాడి కనకయ్యను నడవలేని స్థితిలో పోలీసులు హింసించి కొట్టారన్నారు. తప్పుడు కేసులు మోపుతున్న రామడుగు ఎస్సైపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.



# రైతుభరోసా 10 ఎకరాల వరకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** రైతు భరోసా 10 ఎకరాల వరకు ఇవ్వాలని సింగిల్ విండో చెర్మన్ వెల్మ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పట్టణంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు శనివారం ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొని రైతుబంధు పథకాన్ని సంబంధించిన పలు సూచనలు సలహాలు తెలియజేశారు. కొందరు రైతులు 5 ఎకరాల వరకే రైతుబంధు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ తీసుకునే వారికి ఇవ్వకూడదని తెలిపారు. ఎక్కువ రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని సూచించారు. రైతులు ఇచ్చిన సలహాలు, పై అధికారులకు పంపి ప్రభుత్వానికి చొప్పదండి సొసైటీ సభ్యుల సూచనలు తెలియజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, సొసైటీ ఉపాధ్యక్షుడు ముద్దం మహేష్, డైరెక్టర్లు ఆనందరెడ్డి, మల్లయ్య, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, పద్మ, కొమురయ్య, నరసయ్య, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, ఎంపిటిసి కోటేష్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



**ప్రజాపక్షం/జమ్మికుంట:** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకుని శనివారం జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాజ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పల్లపు రవి, ఠాగూర్ రాకేష్, ఇటుకాల స్వరూప, మోతె స్వామి, తోడి రవిచందర్ రెడ్డి, మేకల సుధాకర్ రెడ్డి, కొమ్ము అశోక్, మోడం రాజు, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, కొండ్ల నరేష్, బూత్ అధ్యక్షుడు , బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

# నవధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన చేసి సమావేశం ఏర్పాటు చేశారు. సమన్వయ కర్త రామారావు మాట్లాడుతూ వేసవిలో పెసర, బబ్బెర , మినుములు, మొక్కజొన్న, గోధుమలు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, పిల్లి పెసర, జీలుగ తదితర నవధాన్య, పచ్చి రొట్ట ఎరువులు దుక్కిలో చల్లుకుని రెండు నీటి తడులు ఇచ్చి 45 రోజుల వయసులో పూత దశలో వాటిని భూమిలో కలియదున్నాలని పేర్కొన్నారు. ఫలితంగా భూమిలో సూక్ష్మ పోషకాల లోపం తగ్గి ఏ పంట వేసుకున్నా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. అదే విధంగా నవాబుపేట, గాగిరెడ్డి పల్లి గ్రామాల్లో వర్మీ కంపోస్టు షెడ్డులో వానపాములు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో క్షేత్రసిబ్బంది రామారావు, రమేష్, సాయికిరణ్, తిరుపతి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** పార్టీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు శనివారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి శ్రేణులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ స్ఫూర్తిదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త నాటిన మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కార్యకర్తలకు తిరుపతిరెడ్డి సూచించారు. పచ్చని చెట్లు పర్యావరణానికి మెట్లు అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాయకులు కందాల రాజేందర్, మల్యాల మాజీ సర్పంచ్ గురుకుల సాంబన్న, ఉప్పుల రమేష్, ఆరెల్లి శ్రీనివాస్, పుట్ట శ్రీధర్, తిప్పరబోయిన సమ్మయ్య, అనిల్, కొత్త శ్రీనివాస్, చంద్రమౌళి, ఓదెలు, మల్లయ్య, యుగంధర్, ఐలయ్య తదితరులున్నారు.



# ఇటుక బట్టీ కోసం మట్టి తరలింపుపై గ్రామ సభ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** కేశవపట్నం గ్రామపంచాయతీలో శనివారం ఇటుక బట్టీలో ఇటుకల తయారీ కోసం చెరువు మట్టిపై అధికారులు గ్రామసభ నిర్వహించారు. కేశవపట్నం గ్రామానికి చెందిన ఇటుక బట్టీ వ్యాపారి చెరువు మట్టి కోసం గ్రామపంచాయతీలో అనుమతి కోరుతూ ఇటీవల ధరఖాస్తు చేసుకోగా ఈ మేరకు గ్రామసభ నిర్వహించగా మొక్కుబడిగా కొంతమంది గ్రామసభకు హాజరయ్యారు. గ్రామసభలో పాల్గొన్న కొంతమంది కేశవపట్నం పెద్ద చెరువులో మట్టి తీయవద్దని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటుక బట్టీ కోసం చెరువు మట్టిని తరలించడానికి గ్రామసభలో పాల్గొన్న మెజార్టీ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామసభలో అభ్యంతరాలపై లిఖిత పూర్వకంగా ఎవరు అందజేయలేదని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడివో శ్రీవాణి పేర్కొనడం విశేషం.

# జెసిబితో మత్తడి పైపులు తొలగింపు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామ శివారులో మత్తడికి వేసిన పైపులను శనివారం ఓ వ్యక్తి జెసిబితో తొలగించడం కలకలం రేపింది. కన్నాపూర్ గ్రామంలోని కిస్మింద పల్లెకు చెందిన రైతులు పంట పొలాలతో పోచమ్మ గుడితో పాటు కాలనీలకు వెళ్లేందుకు మత్తడి నుంచి వచ్చే వరద నీరు వెళ్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. దీంతో గతంలో ఆ కాలనీకి చెందిన రైతులు పైపులు వేసి పైన మట్టి పోసి రహదారిని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మాత్రం జేసిబితో పైపులు తొలగించి ట్రాక్టర్‌తో ఇతర ప్రాంతానికి తరలించడంతో వివాదం ఏర్పడింది.

# వారసంత వేలం పాట వాయిదా

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని కేశవపట్నం గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన వారసంత వేలం పాట వాయిదాపడింది. కేశవపట్నం వారసంత కోసం శనివారం వేలం పాట నిర్వహించగా రూ.2.30 లక్షల వరకు వేలం పాట రాగా సరైన ధర రాలేదని అధికారులు వేలంపాటను వాయిదా వేశారు. డీఎల్‌పిఓ అనుమతి తీసుకుని మళ్లీ వేలంపాట తేదీని ప్రకటిస్తామని పంచాయతీ కార్యదర్శి నరసయ్య తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ప్రజాపక్షం/గంగాధర:** డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా శనివారం గంగాధర మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టి పర్యావరణాన్ని రక్షించాలని, ప్రతి కార్యకర్త తన తల్లిపేరుతో ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, మండల అధికారి ప్రతినిధి సర్వ శ్రీనివాస్, జిల్లా ఓబిసి ముఖ్య కార్యవర్గ సభ్యులు వెంకటేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పరామర్శ

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను శనివారం చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి పరామర్శించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్‌లోని పంచశీల కాలనీలోని నివాసంలో ఆయన భార్య రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిపెల్లి గంగయ్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీరుద్దీన్, కొత్తూరు రాజేందర్, పతంగి నందు గౌడ్ ఉన్నారు.

# ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు పూర్వ వైభవం తెస్తాం

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లోని శ్రీ లక్ష్మి నరసింహ సంస్కృతాంధ్ర డిగ్రీ (నైట్) తెలుగు కళాశాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గత కొంతకాలంగా బోధనా సిబ్బంది తోపాటు నాన్ టీచింగ్ స్టాఫ్ లేక మూతపడ్డ సదరు సంస్కృతాంధ్ర కళాశాలను శనివారం రీజనల్ జాయింట్ డైరెక్టర్ తో కలిసి విప్ లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. పట్టణంలోని లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాలలో చదువుకున్న వందలాది మంది విద్యార్థులు తెలుగు పండిత్ లుగా అధ్యాపకులుగా ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడ్డారని ఇంతటి ఘన చరిత్ర ఉన్న కాలేజీ ప్రస్తుతం మూతపడి ఉండటం శోచనీయమని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న



అనాలోచిత నిర్ణయాల వల్ల అధ్యాపకులు, సిబ్బంది లేక కళాశాల మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.తాను ఎమ్మెల్యే గా గెలిచాక ఇట్టి కళాశాలను పునఃప్రారంభించేందుకు మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. కళాశాలను పునః ప్రారంభించేంత వరకు ఉన్నత విద్యామండలి అధికారులతో మాట్లాడి ఔట్ సోర్సింగ్ పద్దతిలో భోదనా సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ఉద్యోగులను కళాశాలలో నియమించాలని తెలపడం జరిగిందన్నారు. ఏడాదికి సుమారు 30 లక్షల (వేతనాలు) నిధులు అవసరమవుతున్న విషయాన్ని ఆర్జేడీ ద్వారా పై అధికారులకు నివేదిక పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు కళాశాలతో పాటు ఈ ప్రాంత సాగు,త్రాగు నీటి అవసరాల కోసం ముఖ్యమంత్రి తో చర్చించినట్లు చెప్పారు.అదేవిధంగా ధర్మపురి లో నూతనంగా ఐటీఐ,డిగ్రీ,పాల్ టెక్నిక్ కళాశాలల ఏర్పాటు కు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ జి.యాదగిరి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, కార్యదర్శి ఎస్.రామకిష్టయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ కృష్ణ చైతన్య, నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, జె.సుముఖ్, ఎస్.ప్రసాద్, సిహెచ్. రాజేష్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు కరపత్రాలు ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సభకు సంబంధించి కరపత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రహితంగా పోరాట యోధుడు, నిజాం, భూస్వాములు, జరిమిందార్లు నిరంకుషత్వ పాలనపై ఎదురొడ్డి ప్రాణాలర్పించిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్యను స్మరిస్తూ జూలై 4న సిరిసిల్ల పట్టణంలో ఆయన వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి వర్ధంతి సభకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, రాజకీయాలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధంతి సభ చైర్మన్ జగ్గాన్ని మల్లేశం యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్, గోనె ఎల్లప్ప, వీరవేని మల్లేశం, వాసం మల్లేశం, బొజ్జ కనకయ్య, బుర్ర మల్లేష్ గౌడ్, అంబటి చందు, సింగరేణి మోహన్, ఎల్లారెడ్డి సోము నాగరాజు తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్‌కై ఎం.పి.లకు లేఖ



**ప్రజాపక్షం/కుంటాలః** పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిచేలా ముఖ్యమంత్రి గారి పై ఒత్తిడి తీసుకు రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎనిమిది లోక్ సభ సభ్యులకు శనివారం లేఖలు రాసినట్లు సిపిఎస్ ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు.పీసీసీ అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి హామీ ఇచ్చి మేనిఫెస్టోలో చెర్చారని అన్నారు.హామీ మేరకు వీలైనంత త్వరలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎంపీలకు లేఖల ద్వారా కోరానని చెప్పారు.2,00,000 పై చిలుకు మంది సి.పి.యస్ కుటుంబ సభ్యుల ఓట్లు వేసామని అందుకే వీలైనంత త్వరగా సి.పి.ఎస్ రద్దును కోరుతున్నాట్టు ఆయన పేర్కొన్నారు.రెండు నెలల వేతనాన్ని ఆదాయ పన్ను రూపం లో చెల్లిస్తున్నమని అన్నారు.ఈ లెక్కన కేవలం పది నెలల వేతనాన్ని మాత్రమే వచ్చినట్టు అవుతుందని పేర్కొన్నారు.తిరుపతి గౌడ్,నాగేష్ పాల్గొన్నారు.

## రైతు బంధుపై అభిప్రాయ సేకరణ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం రైతు బంధుపై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. సహాకార సంఘం చైర్మన్ బాస శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు బంధుపై డిసివో సత్యనారాయణ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్ రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వ్యవసాయం చేసే రైతులకు 5ఎకరాల వరకు రైతు బంధు చెల్లించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి పండుగ



సంపత్, రైతులు చిలువేరి నడిపి దేవయ్య, జెట్టి సురేష్, చెప్పాల మోహన్, చిట్యాల భూమారెడ్డి, రాజేశుని భూమారెడ్డి, చిట్యాల గంగారాం, భూక్య మోసేబ్ నాయక్, రాజేశుని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పి చైర్ పర్సన్

**ప్రజాపక్షం/బాసరః** నిర్మల్ జిల్లా బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పి చైర్ పర్సన్ శోభా సత్యనారయణ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు ,కుంకుమఅర్చన,నిర్వహించారు.అమ్మవారి పాదాల వద్ద తమ ననమడు హరీష్ గౌడ్ కు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన జడ్పి చైర పర్సన్ దంపతులుకు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈయన వెంట



కృప గ్యాస్ సప్లయర్స్ మనేజర్ అజయ్ పాఠక్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కాసిపేట్ః** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బన్న లక్ష్మన్ దాస్ కు కాసిపేట గని ఉద్యోగులు అధికారులు, యూనియన్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. సామాజిక కార్యకర్తగా, విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణ అంశాలపై కృషి చేసినందుకు గాను బన్న లక్ష్మన్ దాస్ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డ్ కు ఎంపికచేయడం జరిగింది. సింగరేణి ఉద్యోగం చేస్తూనే గత 25 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు ఆర్థికంగా సహకారాన్ని అందించారు. ఉచితంగా పుస్తకాల పంపిణీ, మొక్కలను నాటడం తోపాటు అనేక సామాజిక అంశాలపై పనిచేయడం మొదటి నుంచి అలవాటు చేసుకున్నారని ఎఐటియుసి బెల్లంపల్లి



బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూశంకరయ్య, ఫిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయణ, ఐఎన్టియూసి సెంట్రల్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య, టిబిజికెఎస్ ఏరియా కార్యదర్శి ఓడ్నాల రాజన్న, దూట శ్రీనివాస్, బైరి శంకర్, బాణోత్ తిరుపతి,, సంస్థ అధ్యక్షుడు అదెపు రవీందర్, అంకం రాజమల్లు, అధికారి మీర్జా, ఉద్యోగులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## పురపాలక సంఘ సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** నిర్మల్ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.పట్టణ అభివృద్ధి,ఇటీవల పట్టణంలో వీది కుక్కలు ప్రజల పై చేస్తున్న దాడి,వర్షాకాలం దృష్ట్యా పట్టణ వార్డుల్లో శానిటేషన్ పనులు,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా,తీసుకోవాలసిన జాగ్రత్తలు,చర్యలు,ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్ర



త్తలు,పలు అంశాలపై సర్వసభ్య సమావేశం కొనసాగింది.ఈ సమావేశంలో డి.ఈ జాదవ్ సంతోష్,ఏ.ఈ హరి భూవన్,కౌన్సిల్ సభ్యులు,అధికారులు,తదితరులు ఉన్నారు.

## దొంతి రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండలం గొడిశెల పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త దొంత రాజయ్య కోడలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగుల అశోక్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెతుకు స్వామి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అవస్థలకు చిరునామగా పబ్లిక్ అండర్ పాసులు



**ప్రజాపక్షం/నేరడిగొండః** మండల కేంద్రం గుండా జాతీయ రహదారి 44 పై నిర్మించిన (పబ్లిక్ అండ్ పాస్) లలో కుప్టీ,లక్కంపూర్,నేరడిగొండ,అంతర్గత బ్రిడ్జిలలో వర్షపు నీరు చేరుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు.అంతర్గత బ్రిడ్జిలలో పశువుల సంచారం, శనివారం రోజు వారసంత సమయంలో చిమ్మ చీకట్లను కమ్ముకొని పిఓపి లను దాటాలంటే నాన అవస్థాలు పడుతున్నామని మండల వాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అండర్పాస్ లలో విద్యుత్ బల్బులు బిగించాలని నిలువ ఉన్న నీటిని పారద్రోలాలని ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండాప్రజలకు అనువుగా ఉండేటట్టు చేయాలని కోరుతున్నారు.

## బైంసాలో నిషేధిత గుట్కా పట్టివేత..

**ప్రజాపక్షం/బైంసాః** తెలంగాణ ప్రభుత్వం గుట్కా పైన నిషేధం విధించినందున నిర్మల్ జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిలా ఆదేశాల మేరకు బైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో బైంసా పట్టణ సిఐ రాజా రెడ్డి,ఎస్.ఐ లు షరీఫ్, నారాయణ్ సింగ్ పోలీస్ స్టేషన్లో మూడు



బృందాలుగా విడిపోయి బైంసా పట్టణంలోని అన్ని షాపులపై గోదాము లపై ఏక కాలంలో తనిఖీ చేసి సుమారు 6 లక్షల రూపాయల గుట్కాని స్వాధీనం చేసుకోవడం జరిగింది.బైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ నిషేధ గుట్కా తంబాకు సంబదిత ఉప్పత్తులు ఎవరైనా అమ్మిన,రవాణా చేసిన,నిల్వ ఉంచిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు ఎండి.షరీఫ్,నారాయణ సింగ్,ఎఎస్సై తారచాంద్,కానిస్టేబుల్స్ భుషాను,రమేష్,శైలేష్,సాయి ప్రశాంత్,శంకర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రైతుబంధు,రైతు భరోసా పథకాలపై అవగాహన కార్యక్రమం..

**ప్రజాపక్షం/నేరడిగొండః** మండలంలోని కుమారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం ఫ్యాక్ట్ చైర్మన్ మందుల రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని,అనంతరం రైతు వేదికలో రైతు బంధు,రైతు



భరోసా,పథకాలపై అవగాహన కల్పించడానికి జిల్లా వ్యవసాయ అధికారి జెడి పుల్లయ్య,పాల్గొని మాట్లాడుతూ,రైతుబంధు,రైతుభరోసా వ్యవసాయ అనుబంద పథకాలపై మీ సలహాలు సూచనలు ఇవ్వాలని,రైతులకు కావాల్సిన విధంగా ఈ పథకాలను రూపకల్పన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుమారి ఫ్యాక్ట్ రైతులు,ఏఈఓ వసుధ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గత 3నెలల నుండి పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్‌: నిర్మల్ ప్రభుత్వ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలి ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి నేరుగా కార్మికుల అకౌంట్ లోనే ప్రతి నెల జీతాలు వేయాలి,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమ దోపిడికి గురి అవుతున్నారు.జీతాలు లేక నెలల తరబడి అస్తవ్యస్తలు పడుతున్నారు.ఏఎన్‌యం కుటుంబాలు ఆర్థిక ఇబ్బందితో సతమతమవుతున్నారు.ప్రతినెల 1వ తేదీ నుండి



5వ తారీఖు లోపు జీతాలు వేసే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలి.నేరుగా ఎఎన్ఎం బ్యాంక్ అకౌంట్స్ లోనే రూపకల్పన చేసి ఏజెన్సీలను రద్దు చేయాలి.2001 లో ఉద్యోగులుగా నియమించుకున్న ఒప్పందం చేసిన రెగ్యులర్ ఉద్యోగులుగా సమానంగా ఉద్యోగ భద్రత కల్పించాలి.కావున కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు



ప్రజాపక్షం/ఇచ్చోడ : గ్రామీణ ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా, ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక వైద్యాధికారి ఆకుదారి సాగర్ అన్నారు. మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత తప్పై అవగాహన కల్పించారు. జలుబు, దగ్గు, జ్వరంతో వచ్చే రోగులకు గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో అందుబాటులో మందులు సిద్ధం గా ఉంచామని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఇంటి ఆవరణలో మురు గు నీరు నిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లనీ సూచించారు. గర్భిణీలు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాష్, ఏఎన్ఎం తులసీ, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులకోసం నూతన గది ప్రారంభం

ప్రజాపక్షం/శ్రీరాంపూర్‌: వివిధ పనుల మీద సంస్థకు సంబంధించి వచ్చే సందర్శకుల కొరకు జీఎం కార్యాలయంలో నిర్మించిన నూతన గదిని ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ కోసం సంస్థ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. దానిలో భాగంగానే సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో ఈ నూతన సందర్శకుల గదిని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సిఎంఓఎఐ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్‌ఓటు జీఎం వి. పురుషోత్తం రెడ్డి, ఎజిఎం ఫైనాన్స్ మురళీధర్, డిజిఎం పర్సనల్ పి. అరవిందరావు, రాము, గట్టయ్య, చంద్రశేఖర్, కాంతారావు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల కోసం రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాపక్షం/మందమర్రి: సుదీర్ఘ కాలంగా కుంటుపడుతున్న మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపాలిటీ ఎన్నికల కొరకు పెద్దఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నాడు నిర్వహించబోతున్నట్లుగా జెఎసి నాయకులు తెలిపారు. మందమర్రి పట్టణ అభివృద్ధికి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ పట్టణ జెఎసి నాయకులు ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పట్టణ ప్రముఖులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. అందులో భాగంగా శనివారం మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు గంట రాకేశ్, తిరుపతి పాల్గొన్నారు.

## సంగీతంలో రాణిస్తున్న డీజే శేఖర్ కు సన్మానం

ప్రజా పక్షం/ ఇచ్చోడ : ఇచ్చోడ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన కల్లెపెల్లి శేఖర్ (డీజే శేఖర్) సంగీత దర్శకత్వంలో రాణిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా జే సాంగ్‌తో పాటు వివిధ రకాల పాటలకు సంగీతం అందించి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయనకు ఇచ్చోడలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయ కుల ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ పాటలకు డీజే శేఖర్ సంగీతం అందించి, ఆయన చేత ప్రశంసలు పొందడం ఎంతో గర్వకారణమని ఎంఆర్పీ ఎస్ జాతీయ నాయకులు కేశవరావ్, జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేశ్ పేర్కొ



న్నారు. సంగీతంలో రాటుదేలుతున్న డీజే శేఖర్ ను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు దుబాక సుభాష్, సిరిసిల్ల భూమయ్య, మధుకర్, రవి, జన్నారం సాయి, కాసిపాక విష్ణు, మచ్చ గంగయ్య, మచ్చ వెంకటేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే శాశ్వత గుర్తింపు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: ఉద్యోగ నిర్వహణలో అందించిన సేవలు శాశ్వత గుర్తింపు ఇస్తాయని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. ఇద్దరు జిల్లా అధికారులు, నైట్ వాచ్ మన్ ఉద్యోగ విరమణ సందర్భంగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం జిల్లా అధికారుల సంక్షేమ సంఘం DOARS ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ శ్యాం సుందర్, కలెక్టరేట్ నైట్ వాచ్ మన్ నారాయణను అదనపు కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం మాట్లాడారు. ఉద్యోగుల తమ జీవిత కాలం వివిధ చోట్ల విధులు నిర్వర్తిస్తారని వివరించారు. ఆ సమ



యంలో ఉద్యోగులు అందించే సేవలు మంచి గుర్తింపు ఇస్తాయన్నారు. విరమణ పొందుతున్న వారు జిల్లా అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో DOARS జిల్లా జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, ఆయా జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేయాలని మోకాళ్ళపై నిరసన

ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్: ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో బిసి రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్న శనివారం మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్



విగ్రహం వద్ద జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిల్చోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసన చేస్తున్న బిసి హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో బిసి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను కల్పించాలని గత నలభై సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో ఉద్యమాలకు తలొగ్గిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు 1996, 2008, 2010 సంవత్సరాలలో బిసి రిజర్వేషన్లపై తీర్మాణం చేశారని, కానీ 2014 తర్వాత రాష్ట్రాలు విడిపోయిన రెండు రాష్ట్రాలు తీర్మాణం చేశాయని అన్నారు. దేశంలో 4500 బిసి కులాలు ఉంటే 4600 కులాలకు ఇంత వరకు పార్లమెంటులో ప్రవేశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దోషిగా నిలబెట్టి ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు కర్రె లచ్చన్న, శ్రీపతి రాములు, చాకపురపు బీమ్సెన్, ఓర శేఖర్, కట్కూరి శ్రీనివాస్, చంద్రగిరి చంద్రమౌళి, కీర్తి, బిక్షపతి, ఆరెందుల రాజేశం, నగునూరి లక్ష్మణ్, వేముల కిరణ్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు చేయూత

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : వాసవిక్లబ్ జిల్లా గవర్నర్, క్యాబినెట్ సెక్రెటరీ జంధ్యం మాధవి, మధుకర్ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా శనివారం మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ అనాథ వృద్ధులకు వాసవియూత్ క్లబ్ సభ్యులు బ్రెడ్ పంపిణీ చేశారు. వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం రాత్రి రైల్వేస్టేషన్‌లో నిరుపేదలకు ఆహారం పంపిణీ చేయగా శనివారం అనాథ వృద్ధులకు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి సాయివర్ధన్, కార్యదర్శి సాయిశరత్, క్యాబినెట్ ట్రెజరర్ కేశెట్టి వంశీకృష్ణ, జోన్ చైర్మన్ నలుమాసు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ జవానుకు సన్మానం

ప్రజాపక్షం/కోరుట్ల : కోరుట్ల మున్సిపాలిటీ లో 42 సంవత్సరాలు పారిశుద్ధ్య విభాగంలో జవానుగా అపారమైన సేవలు అందించిన బలవంతుల గంగరాజం శనివారం రోజున పదవీ విరమణ పొందినందున కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆఫీస్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడడం జరిగింది. అంతేకాకుండా సన్మానం అనంతరం స్వయంగా మున్సిపల్ కమిషనర్ కారు నడుపుతూ తన కారులో గౌరవంగా గంగరాజంను కూర్చోబెట్టుకొని అతనిని ఇంటి వద్ద వదిలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఆఫీస్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## ఎస్‌డిఎల్ యంత్రాన్ని ప్రారంభించిన జిఎం

ప్రజాపక్షం/కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట రెండవ గనిలో రెండు నూతన ఎస్డిఎల్ యంత్రాలను శనివారం ప్రత్యేక పూజల అనంతరం మందమర్రి జిఎం మనోహర్ ప్రారంభించారు. అధికారులు, కార్మికులు జట్టుగా కలిసి పనిచేస్తూ గని ఉత్పత్తిని పెంచుతున్నారని, 2024, 25 ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5 ఎస్‌డిఎల్ యంత్రాలతో లక్ష్యంతో చేరుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో రోజుకి 4వందల టన్నుల నుంచి 5వందల టన్నులు ఉత్పత్తి సాధించారని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరింత ఉత్సాహంతో పని చేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాఘవ రాజ్, కెకె గ్రూప్ ఏజెంట్ రమా దాస్, గ్రూప్ ఏజెంట్ రాంప్రసాద్, మేనేజర్ లక్ష్మీ నారాయణ, ఎఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్, కాసిపేట రెండు ఫిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ లీడర్ల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ



ప్రజాపక్షం/కాగజ్ నగర్: కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ పాఠశాలలో శనివారం స్కూల్ లీడర్లుగా ఎన్నికైన ప్రతినిధుల యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ ఎంఎల్ఏ డా. పాల్వాయి హరీష్ బాబు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకుని, సిర్పూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యి ఈ స్థాయికి వచ్చానని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

## మాజీ ఎంపీ మృతి పట్ల నివాళి

ప్రజాపక్షం/నేరడిగొండ: అదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,శనివారం ఉదయం అదిలాబాద్ ఆసుపత్రిలో పరామర్శించి దగ్గరుండి పరిస్థితిని పరీక్షించిన ఎమ్మెల్యే మాజీ ఎంపీ ఆరోగ్యం విషమించడంతో హైదరాబాద్ కు తరలించగా మార్గమధ్యలో ఇచ్చోడ ప్రాంతంలో మృతి చెందిన వార్త విని ఆయన స్వగ్రామం ఉట్నూర్ కి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన చూపిన బాటలో ఆదర్శవంతమైన రాజకీయాలు నేర్చుకుని భవిష్యత్తు యువతకు భరోసాగా ఉన్నాడని పేర్కొన్నారు.

## మాజీ ఎంపి రమేష్ రాథోడ్ మృతి తీరని లోటు..

ప్రజాపక్షం/భైంసా: మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ ఆకస్మిక మృతి ఉమ్మడి జిల్లాకు బిజెపి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ మాట్లాడారు.జిల్లా పరిషత్ చైర్మన్ గా,ఎమ్మెల్యేగా,ఎంపీగా ప్రజానీకానికి ఎన్నో సేవలు అందించారన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని,భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.